ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 12.10.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీలో నిరసనలు , ప్రదర్శనల జాబితా నుంచి జంతర్ మంతర్ ను తొలగించి కొత్తగా మూడు ప్రదేశాలను ఖరారు చేస్తూ ఢిల్లీ పోలీసులు ఉత్తర్వులు జారీచేశారు.

2. కోర్ట్ మార్చ్ పేరు మీద ధర్నాలు చేయడం , న్యాయ వ్యవస్థను బ్లాక్ మెయిల్ చేయడమే అని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ విమర్శించారు.

3. భారత్–జపాన్ స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు.

4. రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ నుంచి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**జంతర్ మంతర్**

ఢిల్లీలో నిరసనలు, ప్రదర్శనల నిర్వహణకు కొత్తగా మూడు ప్రదేశాలను ఢిల్లీ పోలీసులు ఖరారు చేశారు. రామ్‌లీలా మైదానం , బురారీ మైదానం , తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్‌లో ఇకపై ఆందోళనలకు అనుమతి ఉంటుంది. అదే సమయంలో జంతర్ మంతర్‌ను నిరసన ప్రదేశాల జాబితా నుంచి తొలగించినట్లు పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ ఉత్తర్వుల్లో ప్రకటించారు. పౌరుల నిరసన హక్కుకు తగిన ప్రత్యామ్నాయ వేదికలను గుర్తించేందుకు కేంద్ర హోంశాఖ ఒక

కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ చేసిన సిఫార్సుల ఆధారంగా జంతర్ మంతర్‌ను జాబితా నుంచి తొలగించారు.

డెస్క్

**కే. లక్ష్మణ్**

కోర్ట్ మార్చ్ పేరు మీద ధర్నాలు చేయడం, న్యాయ వ్యవస్థను బ్లాక్ మెయిల్ చేయడమే అని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్ష నాయకుడిగా ఉండి రాజ్యాంగ సంస్థల మీదు రాజకీయ దాడులకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తనను కలిసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల ప్రతిపాదనపై స్పష్టత ఇచ్చినా రాజ్యాంగ వ్యవస్థపై బురద చల్లడం సరికాదని సర్ పై విష ప్రచారం చేయడం సుప్రీంకోర్టు పై సైతం వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు ననిదర్శనమని లక్ష్మణ్ అన్నారు. ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేయడానికి వామపక్షాలు, తీవ్రవాద భావాలున్న పార్టీలతో కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నమే అని విమర్శించారు. 30 లక్షల మంది రాజకీయ ప్రతినిధులతో సహా మొత్తం 46 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు కలిసి చేసిన ఎస్ఐఆర్ ప్రక్రియను తప్పుపట్టడం సరికాదన్నారు. సొంత కాంగ్రెస్ పార్టీ నేతలే సర్ ప్రక్రియకు కితాబు ఇస్తుండగా, రాహుల్ గాంధీ విమర్శించడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.

MSM

**మండలి చైర్మన్, సభ స్పీకర్**

భారత్–జపాన్ స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, తెలంగాణ–హిరోషిమా మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా రంగాల్లో సహకారం పెరగాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు. జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధుల బృందం ఈరోజు తెలంగాణ అసెంబ్లీని సందర్శించింది. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతానికి శాసనసభల మధ్య పరస్పర సహకారం అవసరమన్నారు. తెలంగాణలో జపాన్ పెట్టుబడులు పెరగాలని,

యువతకు ఉపాధినిచ్చే పరిశ్రమలు, నైపుణ్య సంస్థలు ఏర్పాటు కావాలని చెప్పారు. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో కలిసి పనిచేయవచ్చని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

డెస్క్

**రేవంత్**

ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల చోరీకి కుట్ర జరుగుతోందని , దేశ ప్రజల ఓటు హక్కును కాపాడుకునే పోరాటం మరో స్వాతంత్ర్య ఉద్యమమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఓటు బచావో.. దేశ్ బచావో ఆందోళనలో భాగంగా ఢిల్లీ తెలంగాణ భవన్‌లో ఈరోజు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు సైమన్ గో బ్యాక్ ఉద్యమం సాగినట్లే , ఇప్పుడు జ్ఞానేశ్ గో బ్యాక్, ఎస్ఐఆర్ గో బ్యాక్ నినాదాలతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి, ఓటర్ల జాబితా సవరణ పేరుతో దళితులు , గిరిజనులు, పేదల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

డెస్క్

**తుమ్మల**

యాసంగిలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండి, ఆరుతడి పంటలు, తక్కువ సమయంలో పండే పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతునేస్తం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కలెక్టర్లు, రైతుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, అధికారులు రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని చెప్పారు. ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. ఈ కరువు పరిస్థితులను కూడా ప్రతిపక్షాలు రాజకీయ స్వలాభం కోసం వాడుకుంటున్నాయని ఆయన విమర్శించారు.

డెస్క్

**రామచందర్ రావు**

కరవుతో రైతులు అల్లాడుతుంటే అత్యవసర కేబినెట్ భేటీని రద్దు చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళ్లారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కరవు సమీక్షకు సీఎస్ నోట్ పంపినా పట్టించుకోలేదని ఆరోపించారు. రైతులకు ఫసల్ బీమా అమలు చేయాలని, రబీకి నీళ్లు, కరెంట్ ఎలా ఇస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఓట్ల తొలగింపుపై మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్‌ను స్వీకరిస్తున్నానని, పది మందిని సీఈవో కార్యాలయానికి తీసుకురావాలని అన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవపై పార్టీ అభినందన తీర్మానం చేసిందని తెలిపారు.

డెస్క్

**హరీశ్ రావు**

కరువు, ఎల్‌నినో పరిస్థితులు ఉన్నా రైతుల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్ రావు ఆరోపించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, రైతులతో సీఎం మాట్లాడతారని చెప్పి వీడియో కాన్ఫరెన్స్ ను పదేపదే రద్దు చేశారని విమర్శించారు. బొగ్గు నిల్వలు, విద్యుత్ ఒప్పందాలు ముందుగా చేసుకోకపోవడం వల్లే కరెంట్ కోతలు, నీటి కొరత ఏర్పడ్డాయన్నారు. నీళ్లు ఉన్నా దేవాదుల, పాలమూరు మోటార్లు నడపడం లేదని, జూరాల నీళ్లు తీసుకున్న రైతులపై కేసులు పెట్టి, మద్యం కంపెనీలకు నీళ్లు ఇస్తున్నారని ఆరోపించారు.

PTC, HYD

**రాతపరీక్ష ఫలితాలు**

తెలంగాణ రాష్ట్ర ప్రాసిక్యూషన్ సర్వీస్‌లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను TSLPRB ఈరోజు విడుదల చేసింది. బోర్డు ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఈ వివరాలను ప్రకటనలో వెల్లడించారు. గత ఏడాది డిసెంబరు 14న నాలుగు కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. ఫైనల్ కీ , ఓఎంఆర్ ప్రతులు బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఫలితాల షీట్లను అభ్యర్థులు తమ లాగిన్ ఖాతాల్లో చూసుకోవచ్చు.

డెస్క్

**జన సేవ ద్వారా దేశ సేవ – వక్ఫ్ చట్టంలో సంస్కరణలు**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'జన సేవ ద్వారా దేశ సేవ ' అనే మంత్రంతో దేశంలో సుపరిపాలన , పారదర్శకత అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. సేవా , సుపరిపాలనల మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. ఈ దిశగా వక్ఫ్ బోర్డుల నిర్వహణలో సమగ్ర మార్పులు తెస్తూ తీర్చిదిద్దిన వక్ఫ్ సంస్కరణల చట్టం-2025 ( UMEED Act) ఒక చారిత్రాత్మక నిర్ణయం. పారదర్శక పాలన , సమ్మిళిత అభివృద్ధి ద్వారా ప్రజా జీవితాల్లో ఆశించిన మార్పును మోదీ విజన్ ఏ విధంగా ఆచరణలోకి తెచ్చిందో ఈ ప్రత్యేక కథనంలో తెలుసుకుందాం.

**Voice**

వక్ఫ్ ఆస్తుల యాజమాన్యం , నిర్వహణలో దశాబ్దాలుగా ఉన్న వివాదాలు , అస్పష్టతలకు తెరదించుతూ చేపట్టిన 'వక్ఫ్ సంస్కరణలు-2025 ' పారదర్శకతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసాయి. బోర్డుల్లో మహిళలకు , వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు డిజిటలైజేషన్ ద్వారా వక్ఫ్ ఆస్తులను డిజిటల్ పోర్టల్‌లో నమోదు చేయడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట పడింది.

బైట్ ...

**డెస్క్**

**వాతావరణం**

రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ నుంచి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు 15 నుంచి 18వ తేదీ వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 15, 16 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి సహా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయి.

పీఎన్

**ప్రత్యేక రైలు**

ఆసిఫాబాద్ జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న బతుకమ్మ పండగ ప్రత్యేక రైలును బతుకమ్మ ఎక్స్ ప్రెస్ పేరుతో రెగ్యులరైజ్ చేయాలని సిర్పూర్ శాసనసభ్యుడు పాల్వాయి హరీష్ బాబు కోరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు , రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ...

బైట్ ... పాల్వాయి హరీష్ బాబు

పిటిసి, ఆసిఫాబాద్

**సైబర్ నేరాలపై అవగాహన**

సైబర్ నేరాలపై రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేములవాడ రూరల్ మండలంలో జరిగిన సమావేశంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... సైబర్ నేరాలను అరికట్టాలంటే ప్రజల అప్రమత్తతే ప్రధానమని అన్నారు.

బైట్ ... ప్రశాంత్ రెడ్డి, వేములవాడ రూరల్ ఎస్సై

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**సుంకేసుల జలాశయం**

జోగులాంబ గద్వాల జిల్లాలోని సుంకేసుల జలాశయాన్ని నిపుణుల బృందం పరిశీలించింది. కృష్ణా రివర్ బోర్డు మాజీ చైర్మన్ అల్వాల పరమేశం విశ్రాంత ఇంజనీర్లు లక్ష్మిరెడ్డి శ్రీకాంత్ ఐఐఎస్ఈ చైర్మన్ ప్రొఫెసర్ శివ కుమార్ బాబు డ్యాం గేట్లను లీకేజీల పరిస్థితిని పరిశీలించారు. డ్యామ్ వల్ల తెలంగాణ, ఆంధ్ర ప్రజలకు నీటి అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.

పిటిసి, జోగులాంబ గద్వాల